# కరెంట్ అఫైర్స్ టెస్టు -26

**(1.)** ఓస్ట్రావాలో జరిగిన ఓ'వా ఓపెన్లో చైనా భాగస్వామి ఝ్వై జాంగ్ తో .. ఏ భారత క్రీడాకారిణి మహిళల డబుల్స్ టైటిల్ గెలుచుకుంది ?

(A.) అంకిత రైనా (B.) కర్మన్ కౌర్ (C.) రీతు భాటియా (D.) సానియా మీర్జా

**(2.)** క్రింది వాటిలో సరియైన వాటిని గుర్తించండి?

ఎ) అమెరికాలోని శాన్-డియాగోలో జరిగిన కార్యక్రమంలో భారత రాయబారి తరణ్ జిత్ సింగ్ కు అమెరికా నౌకాదళ అధికారులు - రెండు. అధునాతన ఎంహెచ్-60 రోమియో(ఆర్) బహుళ ప్రయోజన హెలికాప్టర్లను అందించారు. .

బి) ఇవి నాలుగోతరం నేవీ హెలికాప్టర్లు. భారత నౌకాదళంలో కాలం చెల్లిన 'సీ కింగ్' హెలికాప్టర్ల స్థానంలో ఇవి సేవలు అందిస్తాయి.

(A.) బి మాత్రమే సరైనది (B.) ఎ మాత్రమే సరైనది

(C.) పై రెండూ సరైనవే (D.) పై రెండు సరైనవి కావు

**(3.)** ప్రభుత్వ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఓ) విడుదల చేసిన గణాంకాల ప్రకారం జూన్ -2021 త్రైమాసికంలో భారతదేశ జీడీపీ ఎంత శాతం పెరిగింది?

(A.) 20.1 శాతం (B.) 15.5 శాతం (C.) 23.8 శాతం (D.) 25.7 శాతం

**(4.)** దేశంలోని 4 లక్షల స్వయం సహాయక బృందాలకు (ఎస్ హెచ్ఓ) మూలధన మద్దతు నిధిగా ఎంత మొత్తాన్ని ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు?

(A.) రూ. 1,225 కోట్లు (B.) రూ. 1,425 కోట్లు

(C.) రూ. 1,625 కోట్లు (D.) రూ. 1,825 కోట్లు

**(5.)** ది స్ట్రగుల్ విత్: ఏ మెమోయిర్ ఆఫ్ ది ఎమర్జెన్సీ పుస్తక రచయిత ?

(A.) కమలేష్ తివారీ (B.) అశోక్ చక్రవర్తి (C.) వినోద్ గబా (D.) సురేష్ అవస్థీ

**(6.)** 2020లో ప్రపంచంలోని 50 "అత్యంత కాలుష్య నగరాల్లో" ఏ నగరం రెండో స్థానంలో ఉంది?

(A.) జడ్చరీ (B.) హోతాన్ (C.) హవాయి (D.) ఘజియాబాద్

**(7.)** క్రింది వాటిలో సరైన వాటిని గుర్తించండి?

ఎ) స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందిన 'న్యూ జనరేషన్ ఆకాశ్ (ఆకాశ్-ఎన్)' క్షిపణిని హైదరాబాద్ లోని రక్షణ పరిశోధన అభివృద్ధి ల్యాబ్ (DRDL) రూపొందించింది.

బి) భారత డైనమిక్స్ లిమిటెడ్ ఉత్పత్తి చేస్తున్న ఆకాశ్-ఎన్ జీ క్షిపణి 1000 కి.మీ.ల భూతల లక్ష్యాలను ఖచ్చితంగా ఛేదించగలదు.

(A.) ఎ మాత్రమే సరైనది
(B.) బి మాత్రమే సరైనది
(C.) పై రెండూ సరైనవే
(D.) పై రెండు సరైనవి కావు.

**(8.)** 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' జాతీయ కమిటీ రెండో సమావేశాన్ని దిల్లీలో ఏ రోజున నిర్వహించారు? (దేశ 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మరపురాని ఘట్టంగా నిర్వహించడానికి అవసరమైన ప్రణాళిక రూపకల్పనకు ఏర్పాటైన ఈ కమిటీ తొలి సమావేశం 2021, మార్చి 8న దిల్లీలో జరిగింది.)

(A.) 2021,డిసెంబరు 22
(B.) 2021,డిసెంబరు 23
(C.) 2021,డిసెంబరు 24
(D.) 2021,డిసెంబరు 25

**(9.)** జీ-20 కూటమి నేపథ్యం గురించి సరికాని అంశం?

(A.) 1999లో జీ-20ని ఏర్పాటు చేశారు. 19 దేశాలు, యూరోపియన్ యూనియన్ (ఈయూ) కలిసి జీ-20 కూటమిని ఏర్పాటు చేశాయి.
(B.) జీ-20 కూటమి ఏర్పడిన నాటి నుండి భారతదేశం నాలుగుసార్లు ఆతిథ్య హోదా చేపట్టింది (2000, 2002, 2010, 2016).
(C.) అమెరికాలోని వాషింగ్టన్ డీసీ నగరంలో 2008లో జీ-20 తొలి సమావేశం జరిగింది.
(D.) జీ-20 సదస్సుకు 2008 నుంచి స్పెయిన్ శాశ్వత ఆహ్వానిత దేశంగా ఉంది.

**(10.)** కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ. శత్రు దేశాలు ప్రయోగించే రాడార్ గైడెడ్ క్షిపణుల నుంచి మన యుద్ధ విమానాలను కాపాడుకునేందుకు రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) అధునాతన 'చాఫ్' పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసింది. ఇది శత్రు అస్త్రాలను తప్పుదోవ పట్టిస్తుంది.

బి. ఈ సాధనానికి అడ్వాన్స్ చాఫ్ మెటీరియల్ అండ్ చాఫ్ క్యాట్రిడ్జ్ - 118/1 అని పేరు పెట్టారు.

సి. చాఫ్ పరిజ్ఞానాన్ని జోధ్ పూర్ లోని డిఫెన్స్ ల్యాబ్, పుణెలోని హైఎనర్జీ మెటీరియల్స్ రిసెర్చ్ ల్యాబ్ (హెచ్ఈఎంఆర్ఎల్)లు అభివృద్ధి చేశాయి.

డి) డీఆర్‌డీవో అధిపతి రాజ్ నాథ్ సింగ్.

(A.) ఎ, బి (B.) ఎ, బి, సి (C.) ఎ, బి, డి (D.) పైవన్నీ

**(11.)** నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎపీసీ) లిమిటెడ్ విశాఖపట్నంలోని సింహాద్రి థర్మల్ స్టేషన్లో ఎన్ని మెగావాట్ల అతిపెద్ద ఫ్లోటింగ్ సోలార్ పీవీ ప్రాజెక్టును ప్రారంభించింది ?

(A.) 30 మెగావాట్లు (B.) 35 మెగావాట్లు (C.) 28 మెగావాట్లు (D.) 25 మెగావాట్లు

**(12.)** ప్రారంభ దశ స్టార్టప్‌ల కోసం ఏ రాష్ట్ర ప్రభుత్వం ఫ్లాగ్‌షిప్ స్టార్టప్ ప్రమోషన్ స్కీమ్‌ను AP (ASAP)ను వేగవంతం చేస్తుంది?

(A.) ఆంధ్రప్రదేశ్ (B.) మధ్యప్రదేశ్

(C.) హిమాచల్ ప్రదేశ్ (D.) అరుణాచల్ ప్రదేశ్

**(13.)** పిల్లలు, మహిళలకు ప్రమాదకరంగా మారిన మానవ అక్రమ రవాణా నిరోధకానికి తెలంగాణ పోలీసులు దేశంలోనే తొలిసారిగా ఏ వెబ్ సైటు ఇటీవల ప్రారంభించారు?

(A.) ధ్రువ హెచ్ టీ (B.) దీక్ష హెచ్ టీ (C.) డీట్ హెచ్ టీ (D.) దిశా హెచ్ టీ

**(14.)** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు (MSMEలు) ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందించే ఫిన్టెక్ సంస్థ U GRO క్యాపిటల్తో సహ-రుణ ఒప్పందాన్ని కుదుర్చుకున్న బ్యాంక్?

(A.) ఐసీఐసీఐ బ్యాంక్ (B.) IDBI బ్యాంక్

(C.) పంజాబ్ నేషనల్ బ్యాంక్ (D.) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**(15.)** ముంబయిలో 2021, డిసెంబరు 8న జరిగిన ఆర్ బి ఐ ద్వైమాసిక పరపతి విధాన సమీక్షలో రెపో రేటును ఎంత శాతంగా కొనసాగించాలని నిర్ణయించారు. (రివర్స్ రెపో రేటు కూడా 3.35 శాతం వద్దే కొనసాగుతుంది)

(A.) 3.50 శాతం (B.) 4 శాతం (C.) 45 శాతం (D.) 4.75 శాతం

**(16.)** "బుల్లెట్స్ ఓవర్ బాంబే: సత్య అండ్ హిందీ ఫిల్మ్ గ్యాంగ్‌స్టర్" అనే పుస్తకాన్ని ఎవరు రచించారు?

(A.) ఉదయ్ భాటియా (B.) రవి భల్లా

(C.) మయాంక్ సక్సేనా (D.) కీరత్ సింగ్

**(17.)** 15 వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం గ్రామీణ స్థానిక సంస్థలకు గ్రాంట్లను అందించడానికి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ 25 రాష్ట్రాలకు ఎంత మొత్తాన్ని విడుదల చేసింది?

(A.) రూ. 25,655 కోట్లు (B.) రూ 13,385 కోట్లు

(C.) రూ 16,245 కోట్లు (D.) రూ. 22,095 కోట్లు

**(18.)** కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) అమెరికా చీఫ్ ఆఫ్ నేవల్ ఆపరేషన్స్ అడ్మిరల్ మైఖేల్ గిల్డే 2021, అక్టోబరు 12 నుంచి అయిదు రోజుల పాటు భారత్ లో పర్యటించారు.

బి) మైఖేల్ గిల్డే తన పర్యటనలో భాగంగా విశాఖపట్నం తీరంలో బంగాళాఖాతంలో జరిగిన 'మలబార్-2' యుద్ధనౌకా విన్యాసాల్లో పాల్గొన్నారు.

సి) అమెరికా, ఇండియా, ఆస్ట్రేలియా, జపాన్ దేశాలు 'క్వాడ్ కూటమిగా ఏర్పడ్డాక 'ఇండో- పసిఫిక్ తీరంలో 'మలబార్ పేరుతో ఏటా నౌకాదళ విన్యాసాలు మొదలు పెట్టాయి.

(A.) ఎ మాత్రమే (B.) ఎ, బి (C.) బి మాత్రమే (D.) పైవన్నీ

**(19.)** కింది వాటిలో 'ఇన్ఫోసిస్ పురస్కారాలు - 2021'కు సంబంధించి సరికానిది ఏది?

(A.) ఇంజినీరింగ్ అండ్' కంప్యూటర్ సైన్స్ విభాగంలో ట్రూనాట్ RTPCR కిట్ ను తయారు చేసినందుకుగాను చంద్రశేఖర్ నాయర్‌కు ఇన్ఫోసిస్ అవార్డు లభించింది.

(B.) జీవవైవిధ్యం, వాతావరణ మార్పుల రంగంలో కృషిచేస్తున్న మహేశ్ - శంకరన్ కు జీవశాస్త్ర విభాగంలో అవార్డు లభించింది.

(C.) లింగ వివక్షపై పరిశోధనలు చేస్తున్న ప్రతీక్ష బక్షీని సామాజిక శాస్త్ర రంగంలో అవార్డుకు ఎంపిక చేశారు.

(D.) 2006 నుండి మొదటగా ఈ బహుమతిని ఇన్ఫోసిస్ సైన్స్ - ఫౌండేషన్ మరియు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ స్టడీస్ ఫర్ మ్యాథమెటిక్స్ సంస్థలు సంయుక్తంగా అందిస్తున్నాయి.

**(20.)** విద్యుత్ పంపిణీ, రిటైల్ సరఫరా వ్యాపారం ప్రైవేటీకరణను ఆమోదించిన ఏ రాష్ట్రం/ కేంద్రపాలిత మంత్రివర్గం ?

(A.) దాద్రా & నగర్ హవేలీ, డామన్ & డయ్యూ (B.) లక్షద్వీప్

(C.) ఢిల్లీ (D.) చండీగఢ్

**(21.)** బ్రిటిష్ గ్రాండ్ ప్రి 2021 విజేత?

(A.) లూయిస్ హామిల్టన్ (B.) డేనియల్ రికియార్డో

(C.) వాల్టెరి బొటాస్ (D.) మాక్స్ వెర్స్టాప్పెన్

**(22.)** ఏ అంశంలో పరిశోధన చేసినందుకు గాను వైద్యరంగ నోబెల్‌ను, అమెరికాకు చెందిన జూలియస్, పటాపౌటియన్లు గెలుచుకున్నారు?

(A.) శరీర ధర్మ అవయవ వ్యవస్థకు సంబంధించి

(B.) క్యాన్సర్ కణాలపై పరిశోధన, వాటి ఆవిర్భావ రకం

(C.) ఉష్ణగ్రాహకాలు, శరీర స్పర్శపై పరిశోధనకు

(D.) జీర్ణవ్యవస్థపై ఎంజైముల పనితీరు, నాడీ ప్రక్రియలపై

**(23.)** పర్యావరణ, అటవీ & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్స్ & స్పెషల్ సెక్రటరీ (DGF&SS) గా ఎవరు నియమితులయ్యారు?

(A.) సందీప్ లఖేరా (B.) పవన్ సింగ్ (C.) రమేష్ గోయల్ (D.) సీపీ గోయల్

**(24.)** చిన్న, మధ్యతరహా బిజినెస్, (ఎస్ఎంబీ) లకు రుణాలు అందించేందుకు వీలుగా ఏ సోషల్ మీడియా "స్మాల్ బిజినెస్ లోన్స్" కార్యక్రమాన్ని ప్రారంభించింది ?

(A.) ఇన్ స్టాగ్రామ్ (B.) టెలిగ్రామ్ (C.) ఫేస్ బుక్ (D.) ట్విట్టర్

**(25.)** 2019లో శిశుమరణాలపై కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టం సర్వే ప్రకారం 21 పెద్ద రాష్ట్రాల పరంగా శిశు మరణాల రేటు అత్యంత ఎక్కువ మరణాలు మధ్యప్రదేశ్ లో ఉండగా అత్యంత తక్కువ మరణాలు నమోదు చేసిన రాష్ట్రం ఏది ?

(A.) గుజరాత్ (ప్రతి 1000కి 6 మరణాలు) (B.) తెలంగాణ (ప్రతి 1000కి 6 మరణాలు)

(C.) ఆంధ్రప్రదేశ్ (ప్రతి 1000కి 6 మరణాలు) (D.) కేరళ (ప్రతి 1000కి 6 మరణాలు)

**(26.)** విశ్వవీర్ అహుజా ఏ బ్యాంకు MD & CEO పదవి నుండి వైదొలిగారు?

(A.) ఐడీబీఐ బ్యాంక్ (B.) HDFC బ్యాంక్

(C.) ఐసీఐసీఐ బ్యాంక్ (D.) RBL బ్యాంక్

**(27.)** ఆన్‌లైన్‌లో మాక్ టెస్ట్‌లను యాక్సెస్ చేయడానికి ఔత్సాహికుల కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఏ అప్లికేషన్‌ను ప్రారంభించింది?

(A.) అభ్యాస్ (B.) అభయ్ (C.) విజయ్ (D.) అజయ

**(28.)** ఏ సంస్థ 2021 UNHCR నాన్సెన్ రెఫ్యూజీ అవార్డును గెలుచుకుంది?

(A.) జీల్ అల్బైనా అసోసియేషన్ ఫర్ హ్యుమానిటేరియన్ డెవలప్‌మెంట్

(B.) మేయర్లిన్ వెర్గరా అసోసియేషన్

(C.) దిన్ హోమ్స్ అసోసియేషన్

(D.) ఆల్బర్ట్ జిందాల సంస్థ

**(29.)** విద్యార్థులకు అభ్యాస కార్యక్రమాలను అందుబాటులో ఉంచేందుకు... ఏ ఎడ్‌టెక్‌కంపెనీతో నీతి ఆయోగ్‌భాగస్వామ్యం కుదుర్చుకుంది?

(A.) బైజూస్ (B.) అఫైర్స్ క్లౌడ్ (C.) ఎడుటాప్ (D.) ఎడ్‌టెక్

**(30.)** కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) కేంద్ర ప్రభుత్వం 8 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించింది. వీరిలో నలుగురిని ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయగా, మరో నలుగురికి కొత్తగా అవకాశం కల్పించింది.

బి) విశాఖపట్నం మాజీ ఎంపీ కంభంపాటి హరిబాబు మిజోరం గవర్నర్ గా, థావర్ చంద్ గెహ్లాత్ కర్ణాటక గవర్నర్‌గా నియమితులయ్యారు.

సి) హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా రాజేంద్రన్ విశ్వనాథ్ అర్లేకర్, మధ్యప్రదేశ్ గవర్నర్‌గా మంగూభాయ్ ఛగన్ భాయ్ పటేల్ నియమి తులయ్యారు.

డి) హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయను హరియాణా గవర్నర్‌గా; హరియాణా గవర్నర్ సత్యదేవ్ నారాయణ్ ఆర్యను త్రిపుర గవర్నర్ గా; త్రిపుర గవర్నర్ రమేశ్ బైసన్ను ఝార్ఖండ్ గవర్నర్‌గా; మిజోరం గవర్నర్ శ్రీధ రన్ పిళ్లైను గోవా గవర్నర్‌గా నియమించారు.

(A.) ఎ, బి (B.) బి, సి (C.) ఎ, డి (D.) పైవన్నీ

**(31.)** భారీ ప్రాజెక్టుల నుంచి ఉత్పత్తి అయ్యే జలవిద్యుత్‌ను మినహాయించి, ఎన్ని వాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని చేరుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది?

(A.) 175 గిగా వాట్‌లు (B.) 125 గిగా వాట్‌లు
(C.) 220 గిగా వాట్‌లు (D.) 250 గిగా వాట్‌లు

**(32.)** 2022 నాటికి లక్ష మంది అభ్యాసకులకు నైపుణ్యం కల్పించాలనే లక్ష్యంతో సైబర్-సెక్యూరిటీ స్కిల్లింగ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన కంపెనీ?

(A.) అమెజాన్ (B.) మైక్రోసాఫ్ట్ (C.) ఫ్లిప్‌కార్ట్ (D.) గూగుల్

**(33.)** 2021 జులై 28న జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్ సీఓ) రక్షణ మంత్రుల సదస్సు ఎక్కడ జరిగింది?

(A.) మాస్కో (రష్యా) (B.) బీజింగ్ (చైనా)
(C.) దుషాన్ బే (తజకిస్తాన్) (D.) పెషావర్ (పాకిస్తాన్)

**(34.)** 2022 లో బీజింగ్‌లో జరిగే వింటర్ ఒలింపిక్స్‌లో పాల్గొనకుండా నిషేధానికి గురైన దేశం?

(A.) ఆఫ్గనిస్తాన్ (B.) ఉత్తర కొరియా (C.) దక్షిణ కొరియా (D.) ఉక్రెయిన్

**(35.)** కేంద్ర మంత్రివర్గం టెలికాం రంగానికి ఎన్ని సంస్కరణలతో భారీ ఉద్దీపన పథకాన్ని ప్రకటించింది?

(A.) 9 సంస్కరణలు (B.) 19 సంస్కరణలు
(C.) 29 సంస్కరణలు (D.) 39 సంస్కరణలు

**(36.)** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ "మై ప్యాడ్, మై రైట్" ప్రాజెక్టను ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?

(A.) అరుణాచల్ ప్రదేశ్ (B.) నాగాలాండ్
(C.) త్రిపుర (D.) అస్సాం

**(37.)** UKఅంతర్జాతీయ వాణిజ్య శాఖ నివేదిక ప్రకారం ఏ సంవత్సరం నాటికి భారతదేశం 3వ అతిపెద్ద దిగుమతిదారుగా మారుతుంది?

(A.) 2050 (B.) 2040 (C.) 2030 (D.) 2035

**(38.)** ఇండోనేషియా, ఇటలీతో G20 - ట్రయోకాలో చేరిన దేశం?

(A.) ఇజ్రాయెల్ (B.) దక్షిణాఫ్రికా (C.) భారతదేశం (D.) మాల్దీవులు

**(39.)** క్రింది వానిలో సరికాని వాక్యం ఏది ?

(A.) ఇటీవల మరణించడంతో అంతర్జాతీయంగా వినబడుతున్న స్టాన్ స్వామి (84) గిరిజన హక్కుల కోసం 3 దశాబ్దాలకు పైగా అలుపెర గకుండా ఉద్యమించారు.

(B.) యాంటీవైరస్ సాఫ్ట్ వేర్ “మెకఫీ” సృష్టికర్త జాన్ మెకఫీ (75) స్పెయిన్ లో మరణించారు.

(C.) “ఫ్లయింగ్ సిఖ్”గా పేరు గాంచిన మిల్కాసింగ్ (91) కోవిడ్ అనంతర సమస్యలతో జూన్ 18న చండీగఢ్ లో మరణించారు.

(D.) భారతరత్న అవార్డు గ్రహీత దిగ్గజ నటుడు దిలీప్ కుమార్ (100) బెంగళూరులో జులై 1వ తేదీన మరణించారు.

**(40.)** బరాక్ ఒబామా "రెనెగేడ్స్: బోర్న్ ఇన్ ది USA" అని ఎవరితో పాటు రాశారు?

(A.) పట్టి స్కియల్ఫా (B.) బ్రూస్ స్ప్రింగ్స్టీన్
(C.) బిల్లీ జోయెల్ (D.) జూలియన్ ఫిలిప్స్

**(41.)** పిల్లల పాదరక్షల బ్రాండ్ ప్లేటో- బ్రాండ్ అంబాసిడర్‌గా ఎవరు ఎంపికయ్యారు?

(A.) రాహుల్ ద్రవిడ్ (B.) వివిఎస్ లక్ష్మణ్ (C.) శ్రీమతి ధోని (D.) విరాట్ కోహ్లి

**(42.)** ఫారెక్స్ బదిలీలను సులభతరం చేయడానికి భారతీయుల కోసం విదేశీ స్టాక్‌లలో పెట్టుబడులు పెట్టడానికి వెస్టెడ్ ఫైనాన్స్‌తో టైఅప్ చేసుకున్న బ్యాంక్?

(A.) స్టేట్ బ్యాంక్ ఆఫ్ మారిషస్ (B.) HDFC బ్యాంక్
(C.) ఐసిఐసిఐ బ్యాంక్ (D.) IDBI బ్యాంక్

**(43.)** కింది వాటిలో సరికానిది ఏది?

(A.) నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ చేపట్టిన 6000 కోట్ల సముద్రయాన్ ప్రాజెక్ట్ డీప్ ఓషన్ మిషన్లో ఒక భాగం.
(B.) సముద్రయాన్ ప్రాజెక్ట్ కోసం సముద్ర వాహనం అయిన "మత్స్య 6000' ను రూపొందించారు.
(C.) సముద్ర గర్భంలో పాలీమెటాలిక్ మాంగనీస్ నోడ్యూల్స్, గ్యాస్ హైడ్రేట్స్ హైడ్రో థర్మల్ సల్ఫైడ్స్, కోబాల్ట్ క్రస్టు వంటి నాన్ లివింగ్ వనరుల అన్వేషణ కోసం ఈ ప్రాజెక్టును చేపట్టారు.
(D.) క్రూ మాడ్యుల్ "మత్స్య 6000' డిసెంబర్ 2023 నాటికి అందుబాటులోకి రానుంది.

**(44.)** కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) మానవ జాతి 'వర్ణనాతీత సాంస్కృతిక వారసత్వ' జాబితాలో కోల్‌కతా దుర్గాపూజలకు స్థానం లభించింది.
బి) పారిస్ లో జరిగిన యునెస్కో 'వర్ణనాతీత సాంస్కృతిక వారసత్వ' (ఇంజిబుల్ కల్చరల్ హెరిటేజ్ - ఐసీ హెచ్) కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.
సి) ఆసియాలో ఒక పండగకు ఇలాంటి గుర్తింపు లభించడం ఇదే మొదటిసారి.

(A.) ఎ (B.) ఎ, బి (C.) ఎ, సి (D.) పైవన్నీ

**(45.)** చైనా నుంచి తీసుకున్న రూ.2200 కోట్ల రుణం తిరిగి చెల్లించనందున ఏ దేశానికి చెందిన హంబస్ టోట ఓడరేపు' చైనా స్వాధీనం చేసుకుంది?

(A.) మయన్మార్ (B.) భుటాన్ (C.) మారిషష్ (D.) శ్రీలంక

**(46.)** చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించినది?

(A.) ఆర్ సందీప్ కుమార్ (B.) VR పవన్ చౌదరి
(C.) రమేష్ సింగ్ (D.) MM నరావణే

**(47.)** అంతరిక్ష అన్వేషణ దినోత్సవం ఎప్పుడు?

(A.) జూలై 19 (B.) జూలై 13 (C.) జూలై 16 (D.) జూలై 20

**(48.)** కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) గ్రహశకల దినోత్సవాన్ని (ఆస్టరాయిడ్ డే) జూన్, 30న నిర్వహిస్తారు.

బి) 1908, జూన్ 30న రష్యాలోని సైబీరియాలో అతి పెద్ద ఉల్కాపాతం సంభవిం చింది. జన సంచారం లేకపోవడంతో అప్పట్లో పెను ప్రమాదం తప్పింది.

సి) అంతరిక్షంలో పొంచి ఉన్న అపాయాల గురించి అధ్యయనం చేయడంతో పాటు వాటిపై అందరికీ అవగాహన కల్పించేందుకు జూన్ 30ని ఆస్టరాయిడ్ డేగా 2016లో ఐక్యరాజ్యసమితి ప్రకటించింది.

డి) సౌర కుటుంబం ఏర్పడిన తర్వాత మిగిలిన వ్యర్థాలే గ్రహ శకలాలు. భూమికి చేరువగా ఉండి, వినాశనాన్ని సృష్టించగల 16 వేల గ్రహశకలాలను ఇప్పటి వరకు శాస్త్రవేత్తలు గుర్తించారు.

(A.) ఎ, బి (B.) ఎ, బి, సి (C.) ఎ, సి, డి (D.) పైవన్నీ

**(49.)** సెర్బియాలో జరిగిన సిల్వర్ లేక్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ విజేత?

(A.) అనీష్ గిరి (B.) నిహాల్ సరిన్

(C.) విదిత్ గుజరాతి (D.) శ్రీనాథ్ నారాయణన్

**(50.)** బ్యాంకింగ్‌మొండిబకాయిల భారం తగ్గించేందుకు ఏర్పాటుకానున్న ప్రతిపాదిత నేషనల్‌అసెట్‌రికన్‌స్ట్రక్షన్‌కంపెనీ (ఎన్ ఏఆర్‌సీఎల్) లేదా బ్యాడ్‌బ్యాంక్‌జారీ చేసే రిసిట్స్‌కు ప్రభుత్వ (సావరిన్) గ్యారంటీ లభించింది. ఇందుకు సంబంధించి ఎన్ని కోట్ల రూపాయలు కేటాయిస్తూ కేంద్ర కేబినెట్‌నిర్ణయం తీసుకుంది?

(A.) రూ. 25500 కోట్లు (B.) రూ. 30000 కోట్లు

(C.) రూ. 30500 కోట్లు (D.) రూ. 30600 కోట్లు

**(51.)** ఐక్యరాజ్యసమితి ప్రపంచ బాలల దినోత్సవం ఎప్పుడు?

(A.) నవంబర్ 14 (B.) సెప్టెంబర్ 15 (C.) అక్టోబర్ 5 (D.) నవంబర్ 20

**(52.)** RBIఇటీవల ప్రారంభించిన గ్లోబల్ హ్యాక్‌థాన్ హార్బింజర్ థీమ్ ?

(A.) ఇన్నోవేషన్ ఫర్ ట్రాన్స్ఫర్మేషన్ (B.) స్మార్ట్ డిజిటల్ పేమెంట్స్

(C.) లెర్న్ టు లీడ్ (D.) డిజిటల్ వరల్డ్

**(53.)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైఎస్సార్ కాపు నేస్తం పథకం ద్వారా ఒక్కో లబ్ధిదారుకు ఎంత మొత్తం ఆర్థిక సాయాన్ని అందిస్తోంది?

(A.) రూ. 5,000 (B.) రూ. 10,000 (C.) రూ. 15,000 (D.) రూ. 18,750

**(54.)** 10 సంవత్సరాల తర్వాత ఏ దేశం జనవరి 2022లో UNSC తీవ్రవాద వ్యతిరేక కమిటీకి అధ్యక్షత వహిస్తుంది?

(A.) భారత్ (B.) జపాన్ (C.) శ్రీలంక (D.) పాకిస్తాన్

**(55.)** 2021 అక్టోబర్ 27న విజయవంతంగా పరీక్షించిన దేశంలోనే మొట్ట మొదటి, ఏకైక ఖండాంతర క్షిపణి ఏది?

(A.) ఆకాశ్ ప్రైమ్ (B.) జిర్కాన్ (C.) ఆకాశ్-ఎన్ జీ (D.) అగ్ని-5

**(56.)** చెర్రీ బ్లోసమ్ ఫెస్టివల్ 2021ని ఏ రాష్ట్రంలో జరుపుకున్నారు?

(A.) అసోం (B.) మహారాష్ట్ర (C.) మేఘాలయ (D.) సిక్కిం

**(57.)** ఇండియా పోర్ట్స్ గ్లోబల్ లిమిటెడ్ కొత్త ఎండీగా ఎవరు నియమితులయ్యారు?

(A.) ప్రియాంక శర్మ (B.) శశ్వత్ శర్మ (C.) హర్జీత్ జోషి (D.) అలోక్ మిశ్రా

**(58.)** భారతదేశంలోని అతిపెద్ద నీటిపై తేలియాడే సోలార్ ప్లాంట్( ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్)ను బీహెచ్ఈఎల్( BHEL) ఎక్కడ ప్రారంభించింది?

(A.) తెలంగాణ (B.) ఆంధ్రప్రదేశ్ (C.) కర్ణాటక (D.) కేరళ

**(59.)** భారతదేశంలో ముస్లిం మహిళా హక్కుల దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహించారు?

(A.) జులై 28 (B.) జులై 31 (C.) ఆగస్టు 3 (D.) ఆగస్టు 1

**(60.)** అమెరికాకు చెందిన "మార్నింగ్ కన్సల్ట్" సర్వే ప్రకారం ప్రపంచంలోనే అత్యంత ప్రజాధారణ కలిగిన దేశాధినేత?

(A.) జో బైడెన్ (అమెరికా) (B.) లోపెజ్ ఒబ్రేడర్ (మెక్సికో)

(C.) మారియో డ్రాగి (ఇటలీ) (D.) నరేంద్ర మోడీ (ఇండియా)

**(61.)** ఆర్థడాక్స్, స్పెషాల్టీ టీ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ఏ రాష్ట్ర ప్రభుత్వం పథకాన్ని ప్రారంభించింది?

(A.) కేరళ (B.) త్రిపుర

(C.) అసోం (D.) హిమాచల్ ప్రదేశ్

**(62.)** స్మార్ట్ డిజిటల్ చెల్లింపుల థీమ్ తో తొలిసారిగా అంతర్జాతీయ స్థాయి హ్యాకథాన్ నిర్వహిస్తున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది, అయితే ఈ కార్యక్రమం పేరు ఏమిటి ?

(A.) హార్బింజర్ 2020 (B.) వార్బింజర్ 2021
(C.) హార్బింజర్ 2021 (D.) యార్బింజర్ 2021

**(63.)** 76 వ యుఎన్ జనరల్ అసెంబ్లీ ప్రారంభానికి ముందు... ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్డిజి) అడ్వకేట్ గా ఎవరకు నియమితులయ్యారు?

(A.) అంకిత్ సింగ్ (B.) కైలాష్ సత్యార్థి
(C.) అరుంధతీ రాయ్ (D.) కేకే మీనన్

**(64.)** ఏ దేశం తన ఎస్ఎల్ఎస్ -2 ప్రయోగ సైట్ నుండి ఫెంగ్యూన్ -3 ఇ (ఎఫ్వై -3 ఇ) వాతావరణ ఉపగ్రహాన్ని ప్రయోగించింది?

(A.) చైనా (B.) జపాన్ (C.) రష్యా (D.) ఫ్రాన్స్

**(65.)** హై-స్పీడ్ రైల్ (HSR) ట్రాక్ పనుల డిజైన్ల కోసం జపాన్ రైల్వే ట్రాక్ కన్సల్టెంట్ కో లిమిటెడ్ (JRTC)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న సంస్థ?

(A.) నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్
(B.) నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా
(C.) ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్
(D.) ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్

**(66.)** ఆరోగ్యం, బయోమెడికల్ సైన్సెస్‌లో సహకారం కోసం భారత్-అమెరికాల మధ్య ఎన్ని అవగాహనా ఒప్పందాలు కుదిరాయి?

(A.) 3 (B.) 2 (C.) 4 (D.) 5

**(67.)** "కాంటెస్టెడ్ ల్యాండ్స్: ఇండియా, చైనా అండ్ ది బౌండరీ డిస్ప్యూట్" పుస్తక రచయిత?

(A.) మరూఫ్ రజా (B.) జనరల్ మనోజ్ నరవనే
(C.) విక్రమ్ సేథ్ (D.) నవాజ్ హుస్సేన్

**(68.)** ఏ రాష్ట్ర కొండల్లో పెరిగే ప్రత్యేకమైన లవంగానికి GI ట్యాగ్ లభించింది?

(A.) తమిళనాడు (B.) ఒడిశా (C.) కేరళ (D.) ఉత్తర ప్రదేశ్

**(69.)** RBI 'భారతదేశంలో ట్రెండ్ అండ్ ప్రోగ్రెస్ ఆఫ్ బ్యాంకింగ్ ఇన్ ఇండియా 2020-21' నివేదిక ప్రకారం FY22 - Q2లో షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకుల స్థూల NPAలు ఎంత శాతానికి తగ్గాయి?

(A.) 7.1% (B.) 6.7% (C.) 6.5% (D.) 6.9%

**(70.)** క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ICRA- MD, గ్రూప్ CEO గా ఎవరు నియమితులయ్యారు?

(A.) రామ్‌నాథ్ కృష్ణన్ (B.) సి కె మిశ్రా

(C.) గోపీనాథ్ కృష్ణన్ (D.) ఎ కె అహుజా

**(71.)** ప్లాన్ ఇంటర్నేషనల్ సంస్థ విడుదల చేసిన "ద గర్ల్స్ లీడర్ షిప్ ఇండెక్స్ ఆసియా-2021" సూచీలో భారతదేశం 0.591 స్కోర్‌తో ఎన్నవ స్థానంలో నిలిచింది ?

(A.) 13వ స్థానం (B.) 11వ స్థానం (C.) 12వ స్థానం (D.) 10వ స్థానం

**(72.)** ఈశాన్య రైల్వేలు ఏ రైల్వే స్టేషన్‌ను 'బనారస్' గా మార్చారు?

(A.) పండిట్. దీన్ దయాల్ రైల్వే స్టేషన్ (B.) మండవాదీహ్ రైల్వే స్టేషన్

(C.) మొరాదాబాద్ రైల్వే స్టేషన్ (D.) గోండా రైల్వే స్టేషన్

**(73.)** ఇందిరా గాంధీ రాష్ట్రీయ ఉరాన్ అకాడమీ (IGRUA) డ్రోన్ శిక్షణ కోసం ఏ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది?

(A.) ఉత్తరాఖండ్ (B.) హరియాణ

(C.) హిమాచల్ ప్రదేశ్ (D.) గుజరాత్

**(74.)** దేశంలో ఔషధాల హేతుబద్ధ వినియోగాన్ని ప్రోత్సహించడానికి నేషనల్ ఫార్ములరీ ఆఫ్ ఇండియా 6వ ఎడిషన్‌ను ఎవరు ప్రారంభించారు?

(A.) నితిన్ గడ్కరీ (B.) రాజ్‌నాథ్ సింగ్

(C.) నరేంద్ర మోదీ (D.) మన్సుఖ్ మాండవియా

**(75.)** హరియాణలోని DBT-నేషనల్ బ్రెయిన్ రీసెర్చ్ సెంటర్ లో డెవలప్ చేసిన ప్రపంచంలోని మొట్టమొదటి మల్టీమోడల్ బ్రెయిన్ ఇమేజింగ్ డేటా, అనలిటిక్స్ పేరు?

(A.) ఆత్మ నిర్భర్ (B.) అగ్ని (C.) నీరవ్ (D.) స్వదేశ్

**(76.)** ఏటా సెప్టెంబర్ 22న జరుపుకునే ప్రపంచ ఖడ్గమృగం దినోత్సవం, 2021- థీమ్?

(A.) ఐదిటిని సజీవంగా ఉంచండి (B.) ఎప్పటికీ ఐదు ఖడ్గమృగం జాతులు

(C.) ఖడ్గమృగాలను రక్షించండి (D.) ఖడ్గమృగ బలం

**(77.)** "ఎ కశ్మీరీ సెంచరీ: పోర్ట్రెయిట్ ఆఫ్ ఎ సొసైటీ ఇన్ ఫ్లక్స్" పుస్తక రచయిత?

(A.) గీతా హరిహరన్ (B.) ఖేమలతా వఖ్లు

(C.) ఊర్వశీ బుటాలియా (D.) మీనా కందసామి

**(78.)** ల్యాండ్ అడ్వెంచర్ రంగంలో చేసిన విశిష్ట సహకారానికి ప్రతిష్ఠాత్మకమైన 'టెన్జింగ్ నార్గే నేషనల్ అడ్వెంచర్ అవార్డు 2020' ఎవరికి లభించింది?

(A.) అవంతికా మిశ్రా (B.) ప్రియాంకా మోహితే

(C.) జాగ్రీతి సింగ్ (D.) విమలేష్ సింగ్

**(79.)** హరేలా పండుగను ఏ రాష్ట్రంలో జరుపుకుంటారు?

(A.) మధ్యప్రదేశ్ (B.) హర్యానా (C.) పంజాబ్ (D.) ఉత్తరాఖండ్

**(80.)** భారత సైన్యం ఏ నగరంలో క్వాంటం లాబొరేటరీని స్థాపించింది?

(A.) మౌ మధ్యప్రదేశ్ (B.) పాట్నా - బీహార్

(C.) నాగ్‌పూర్ - మహారాష్ట్ర (D.) హైదరాబాద్ - తెలంగాణ

**(81.)** ఇటీవల ఏ మంత్రిత్వ శాఖ జాతీయ స్థాయి ప్రచారం కార్యక్రమం "ఏక్ పహల్ డ్రైవ్" ను ప్రారంభించింది?

(A.) న్యాయ మంత్రిత్వ శాఖ

(B.) కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ

(C.) ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ

(D.) విద్యా మంత్రిత్వ శాఖ

**(82.)** రాష్ట్రంలో రైతులు, కొనుగోలుదారుల మధ్య సమన్వయం, చర్చల కోసం కిసాన్ ఆర్గానిక్ అనే మొబైల్ అప్లికేషన్‌ను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం?

(A.) రాజస్థాన్ (B.) హరియాణ (C.) కేరళ (D.) తమిళనాడు

**(83.)** క్లైమేట్ టెక్ స్టార్ట్-అప్ బ్లూ స్కై అనలిటిక్స్ విడుదల చేసిన కొత్త నివేదిక ప్రకారం క్రాప్ బర్నింగ్‌కు సంబంధించిన ఉద్గారాలలో ప్రపంచవ్యాప్తంగా ఏ దేశం అగ్రస్థానం లో ఉంది?

(A.) పాకిస్తాన్ (B.) చైనా (C.) శ్రీలంక (D.) భారత్

**(84.)** ఏ దేశంలో ఇన్నా తుఫాను ప్రజ జీవితాన్ని అస్తవ్యస్తం చేసింది?

(A.) నెదర్లాండ్స్ (B.) కెనడా (C.) చైనా (D.) డెన్మార్క్

**(85.)** మత్స్యకారుల భద్రతను మెరుగుపరచడానికి, వారి లాభదాయకతను పెంపొందించడానికి మరియు పర్యావరణ వ్యవస్థను నిలకడగా ఉంచేందుకు కింది వాటిలో ఏది భారతదేశంలోని జాతీయ మత్స్యకారుల సహకార సంఘాలతో (FISHCOPFED) భాగస్వామ్యం కలిగి ఉంది?

(A.) ట్రాకోనమీ (B.) ఆర్బిటో (C.) స్కైలో (D.) న్యూరో

**(86.)** సౌదీ అరేబియా F1 రేసు 2021లో విజేత?

(A.) నికో రోస్‌బర్గ్ (B.) సెబాస్టియన్ కో

(C.) సెబాస్టియన్ వెటెల్ (D.) లూయిస్ హామిల్టన్

**(87.)** దేశీయంగా అభివృద్ధి చెందిన ఏ క్షిపణి విధ్వంసక నౌకను ముంబయిలో భారత నౌకాదళంలో చేర్చారు?

(A.) INS విశాఖపట్నం (B.) INS అగ్ని

(C.) INS విస్తారా (D.) INS ప్రకాష్

**(88.)** డిజి లాకర్ ద్వారా సబ్‌స్క్రైబర్లు వినియోగించగల తపాలా జీవిత బీమా పాలసీ - ePLI బాండ్ డిజిటల్ వెర్షన్‌ను ప్రారంభించిన సంస్థ?

(A.) నాబార్డ్ (B.) ఇండియా పోస్ట్ (C.) SIDBI (D.) ఆర్‌బీఐ

**(89.)** సెప్టెంబర్ 18 న జరుపుకునే ప్రపంచ నీటి పర్యవేక్షణ దినోత్సవం 2021 యొక్క థీమ్ ఏమిటి?

(A.) సేఫ్ వాటర్ (B.) వాల్యూయింగ్ వాటర్

(C.) మానిటర్ ద వాటర్ (D.) క్లీన్ అండ్ సేఫ్ వాటర్

**(90.)** జెకె టైర్ & ఇండస్ట్రీస్ లిమిటెడ్ బ్రాండ్ అంబాసిడర్గా ఎవరు నియమితులయ్యారు?

(A.) అర్మాన్ ఇబ్రహీం (B.) అర్జున్ మైనీ

(C.) నరేన్ కార్తికేయన్ (D.) కరుణ్ చాందోక్

**(91.)** జల్ జీవన్ మిషన్ అమలు వేగాన్ని పెంచే లక్ష్యంతో ఏ కేంద్రపాలిత ప్రాంతం... 2021 ఆగస్టులో 'పానీ మాహ్' అనే నెల రోజుల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది?

(A.) డామన్ & డ్యూ (B.) పుదుచ్చేరి (C.) లడఖ్ (D.) జమ్మూ కాశ్మీర్

**(92.)** దేశంలో నిష్ఠా (NISHTHA) కార్యక్రమంలో ఏ రాష్ట్ర/యూటీ విద్యా విభాగం అగ్రస్థానంలో ఉంది?

(A.) కర్ణాటక (B.) ఒడిశా (C.) జమ్ము & కశ్మీర్ (D.) చండీగఢ్

**(93.)** "ది ఇయర్ దట్ వాజ్ నాట్ - ద డైరీ ఆఫ్ ఏ 14-ఇయర్-ఓల్డ్" పుస్తకాన్ని ఎవరు రచించారు?

(A.) కీర్తి సచ్దేవా (B.) సృష్టి గబా (C.) బ్రిషా జైన్ (D.) శ్రుతి జోషి

**(94.)** ముగ్గురు మహిళలతో సహా తొమ్మిది మంది కొత్త న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం తర్వాత భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య?

(A.) 34 (B.) 28 (C.) 30 (D.) 33

**(95.)** స్వాతంత్ర్య సమరయోధులకు నివాళిగా అండమాన్, నికోబార్‌లోని ఏ పర్వతానికి మణిపూర్ పర్వతం అని పేరు పెట్టాలని నిర్ణయించారు?

(A.) త్రిలోక్ పర్వతం (B.) మౌంట్ హారియర్

(C.) మౌంట్ K2 (D.) మౌంట్ హ్యారియెట్

**(96.)** షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల సామాజిక ఆర్థిక అభ్యున్నతి కోసం సామాజిక న్యాయం, సాధికారత మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ ఏ పథకాన్ని ప్రారంభించారు?

(A.) శ్రేష్ట (B.) అపూర్వ (C.) స్మార్టివ్ (D.) PMSWAI

**(97.)** తొమ్మిది ఉపగ్రహాలను మోసుకెళ్లే చిన్న, తక్కువ ధర ఎప్సిలాన్ రాకెట్‌ను ప్రయోగించిన దేశం ?

(A.) జపాన్ (B.) ఆస్ట్రేలియా (C.) దక్షిణ కొరియా (D.) ఉత్తర కొరియా

**(98.)** ఈవీ రామస్వామి జయంతి సందర్భంగా... సెప్టెంబర్ 17, 2021 తేదీని సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుకొన్న రాష్ట్రం?

(A.) అసోం (B.) తమిళనాడు (C.) కేరళ (D.) కర్ణాటక

**(99.)** ఏళ్ల తరబడి జైలులో ఉన్న, వారి బెయిల్ మొత్తాలను చెల్లించలేని, ఇతర చట్టపరమైన అవసరాలను తీర్చలేని మహిళా ఖైదీలను విడుదల చేయడానికి 'ముక్తా' అనే పథకాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రారంభించనుంది?

(A.) తమిళనాడు (B.) మహారాష్ట్ర (C.) కేరళ (D.) ఉత్తర ప్రదేశ్

**(100.)** UPIచెల్లింపుల కోసం NPCI నెట్వర్క్ ఇంటర్నేషనల్ ఎక్కడ అవగాహన ఒప్పందం చేసుకున్నాయి?

(A.) జపాన్ (B.) యూఏఈ (C.) అఫ్ఘనిస్తాన్ (D.) శ్రీలంక

## ANSWER

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| **(1.)** | D | **(2.)** | C | **(3.)** | A | **(4.)** | C | **(5.)** | B |
| **(6.)** | D | **(7.)** | A | **(8.)** | A | **(9.)** | B | **(10.)** | B |
| **(11.)** | D | **(12.)** | A | **(13.)** | A | **(14.)** | D | **(15.)** | B |
| **(16.)** | A | **(17.)** | B | **(18.)** | D | **(19.)** | D | **(20.)** | A |
| **(21.)** | A | **(22.)** | C | **(23.)** | D | **(24.)** | C | **(25.)** | D |
| **(26.)** | D | **(27.)** | A | **(28.)** | A | **(29.)** | A | **(30.)** | D |
| **(31.)** | A | **(32.)** | B | **(33.)** | C | **(34.)** | B | **(35.)** | A |
| **(36.)** | C | **(37.)** | A | **(38.)** | C | **(39.)** | D | **(40.)** | B |
| **(41.)** | A | **(42.)** | A | **(43.)** | D | **(44.)** | D | **(45.)** | D |
| **(46.)** | D | **(47.)** | D | **(48.)** | D | **(49.)** | B | **(50.)** | D |
| **(51.)** | D | **(52.)** | B | **(53.)** | C | **(54.)** | A | **(55.)** | D |
| **(56.)** | C | **(57.)** | D | **(58.)** | B | **(59.)** | D | **(60.)** | D |
| **(61.)** | C | **(62.)** | C | **(63.)** | B | **(64.)** | A | **(65.)** | A |
| **(66.)** | B | **(67.)** | A | **(68.)** | A | **(69.)** | D | **(70.)** | A |
| **(71.)** | C | **(72.)** | B | **(73.)** | B | **(74.)** | D | **(75.)** | D |
| **(76.)** | A | **(77.)** | B | **(78.)** | B | **(79.)** | D | **(80.)** | A |
| **(81.)** | A | **(82.)** | A | **(83.)** | D | **(84.)** | C | **(85.)** | C |
| **(86.)** | D | **(87.)** | A | **(88.)** | B | **(89.)** | B | **(90.)** | C |
| **(91.)** | C | **(92.)** | C | **(93.)** | C | **(94.)** | D | **(95.)** | D |
| **(96.)** | A | **(97.)** | A | **(98.)** | B | **(99.)** | B | **(100.)** | B |

A VISION OF VICTORY www.vvacademy.com